క్లుప్తంగా

బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపిక



నడికూడ : మండలంలోని ధర్మారం గ్రామానికి చెందిన నేర్ల రమాకాంత్ బాసర ట్రిపుల్ ఐటీకి ఎంపికైనట్టు అతడి కుటుంబ సభ్యులు మీడియాకు వెల్లడించారు. రమాకాంత్ పట్టణంలోని సాంఘిక సంక్షేమ బాలుర గురుకుల పాఠశాలలో పదో తరగతి పూర్తి చేసి బాసర ట్రిపుల్ ఐటీలో సీటు కోసం పరీక్ష రాసి ప్రతిభ చాటాడు. ఈ సందర్భంగా రమాకాంత్‌ను ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

పోగొట్టుకున్న ఫోన్ అప్పగింత

ఎల్కతుర్తి : మండలంలోని కోతులనడుమ గ్రామానికి చెందిన తాడుగుల రాజ్‌కుమార్ పోగొట్టుకున్న రూ.40 వేల విలువైన అతడి సెల్‌ఫోన్‌ను పోలీసులు గుర్తించి అతడికి అప్పగించారు. రాజ్‌కుమార్ సెల్‌ఫోన్ పోయిన విషయమై ఫిర్యాదు చేయగా ఎస్సై పరమేశ్ విచారణ చేపట్టారు. విచారణలో భాగంగా సీఈఐఆర్ పోర్టల్ ద్వార పోయిన సెల్‌ఫోన్‌ను గుర్తించారు. దానికి తెప్పించి రాజ్‌కుమార్‌కు అప్పగించారు. సెల్‌ఫోన్ అప్పగించిన నేపథ్యంలో ఎస్సైకి, పోలీసు సిబ్బందికి రాజ్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు.

6 నుంచి సమ్మె



నడికూడ : ఈనెల 6 నుంచి సమ్మెలోకి వెళ్తామని కారోబార్లు తెలిపారు. ఈ మేరకు సీఐటీయూ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కారోబార్లు ఎంపీడీఓ రాజేంద్ర ప్రసాద్‌కు సోమవారం నోటీస్ అందజేశారు. జీఓ నంబర్ 60 ప్రకారం వేతనాలు పెంచాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సమ్మె చేపట్టనున్నట్టు తెలిపారు. కార్యక్రమంలో పల్లె రామన్న, పర్శ భాస్కర్, మామిండ్ల రమేశ్, రాజు, విజయ్, వెంకటేశ్వర్లు, రాజేశ్, శంకర్, చిరంజీవి, సుమన్ తదితరులు పాల్గొన్నారు.

పరామర్శ

దామెర : మండలంలోని ఓగ్లాపూర్ గ్రామ సమీపంలో ఆర్టీసీ బస్సును లారీ ఢీకొన్న ప్రమాదంలో గాయపడి ఎస్ఎస్ఆర్, ఎంజీఎం ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారిని బీఎస్పీ జిల్లా అధ్యక్షుడు శనిగరపు రాజు ఆయా ఆస్పత్రుల్లో సోమవారం కలిసి పరామర్శించారు. అనంతరం రాజు మాట్లాడారు. రహదారి నిర్మాణం పనుల్లో జాప్యం జరుగుతుండడం వల్లే నిత్యం ప్రమాదాలు జుగుతున్నాయని ఆందోళన వెలిబుచ్చారు. ప్రభుత్వం స్పందించి పనుల్లో వేగం పెంచేలా చూడాలని, ప్రమాదంలో గాయపడిన వారికి రూ.5 లక్షలు చొప్పున సాయం అందించాలని కోరారు. ఆయన వెంట నాయకులు బొట్ల కార్తీక్, అమ్మ సాంబయ్య, దూడపాక ప్రభు, కిరణ్, వెంకటేశ్ తదితరులున్నారు.

ఆలయ స్థలం కబ్జాపై నిఘా వర్గాల ఆరా

కాశిబుగ్గ: గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ కాశిబుగ్గ ఓసిటీ రోడ్డులోని సీతారామాంజనేయ స్వామి దేవాలయం భూమి స్థలంపై పెద్దల కన్ను అనే కథనం సాక్షి దినపత్రికలో సోమవారం ప్రచురితమైంది. దాంతో కాశిబుగ్గలో పెద్ద ఎత్తున చర్చ మొదలైంది. ఈక్రమంలో కబ్జా వెనుక ఉన్న వారిపై పోలీసు నిఘా వర్గాలు ఆరా తీస్తున్నట్లు తెలిసింది.

బైక్ మెకానిక్‌ల ర్యాలీ

హన్మకొండ చౌరస్తా: టూవీలర్ సృష్టికర్త గాట్లీబ్ డైమ్లర్‌ను స్మరించుకుంటూ ప్రపంచ మెకానిక్‌ల దినోత్సవ సందర్భంగా అలంకార్ టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ర్యాలీ నిర్వహించారు. ములుగు రోడ్డు జంక్షన్ నుంచి వేయిస్తంభాల గుడి వరకు సాగిన ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు లక్కాకుల రాజు మాట్లాడుతూ 1885, జులై 3న గాట్లీబ్ డైమ్లర్ అనే జర్మన్ ఇంజనీర్ టూవీలర్‌కు రూపకల్పన చేశారని గుర్తుచేశారు. ర్యాలీలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు గౌస్ పాషా, కార్యదర్శి లక్ష్మణ్, కోశాధికారులు కరుణాకర్, హసన్‌పాషా, కార్యవర్గ సభ్యులు దుంపేటి రాజు, నజీర్, శ్రీను, రాజు, రంజిత్, ప్రవీణ్, జబ్బార్, ఎస్‌కే.అలీ, సాగర్, సురేష్, మెకానిక్‌లు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు అండగా సీఎం కేసీఆర్

వరంగల్: రాష్ట్రంలో పేదలకు సీఎం కేసీఆర్ అండగా ఉన్నారని బీఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు, వర్ధన్నపేట ఎమ్మెల్యే అరూరి రమేష్ అన్నారు. 3వ డివిజన్ పైడిపల్లిలో నలుగురికి సీఎంఆర్ఎఫ్ నుంచి మంజూరైన రూ.2.50 లక్షల విలువగల చెక్కులను ఇంటింటికి వెళ్లి సోమవారం అందజేశారు. అనంతరం ఇటీవల వివిధ కారణాలతో మృతి చెందిన 20కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జన్ను షీబారాణి, నాయకులు హరికృష్ణ, కుమార్‌యాదవ్, రాజు, విజయ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు : పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు



ఎల్కతుర్తిలో..



శాయంపేట : అన్నదానాన్ని ప్రారంభిస్తున్న సీఐ



భక్తిశ్రద్ధలతో గురుపౌర్ణమి

ఆత్మకూరు : స్థానిక సాయిబాబా ఆలయంలో గురుపౌర్ణమి వేడుకలు జరిగాయి. అర్చకుడు సతీశ్ ప్రత్యేక పూజలు చేశారు. వివిధ గ్రామాల నుంచి భక్తులు పూజల్లో భాగస్వాములయ్యారు. గ్రామంలోని వీధుల్లో సాయిబాబా పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం ఆలయంలో అన్నదానం చేశారు. ఎంపీడీఓ శ్రీనివాస్‌రెడ్డి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ కోమండ్ల చంద్రారెడ్డి, బూర సతీశ్, రేవూరి సంజీవరెడ్డి, ఉప్పుల మొగిలి, కరివేద మహేందర్‌రెడ్డి, విజేందర్ పాల్గొన్నారు.

పరకాల : పట్టణంలోని శ్రీ షిరిడి సాయి సత్సంగ్ మందిర్‌లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణంలో కోలాహలం నెలకొంది. వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆలయ నిర్వాహకులు మహా అన్నదానం నిర్వహించారు.

శాయంపేట : మండల కేంద్రంలోని శ్రీ షిరిడీ సాయి బాబా ఆలయంలో సాయిబాబా విగ్రహానికి ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి దంపతులు పంచామృత అభిషేకం, పుష్పాభిషేకం నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఆరుట్ల కృష్ణమాచార్యులు ప్రత్యేక పూజలు చేసి ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం హారతి ఇచ్చారు. అనంతరం మండల కేంద్రంలో శ్రీ సాయిసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్మించనున్న శ్రీ షిరిడి సాయి మందిరం ఆవరణలో సర్పంచ్ కందగట్ల రవి ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించగా ముఖ్యఅతిథిగా సీఐ శ్రీనివాసారావు పాల్గొని ప్రారంభించారు. అనంతరం సీఐ మాట్లాడారు. సమాజంలోని ప్రతిఒక్కరూ మానసిక ఒత్తిళ్లకు లోనవుతున్నారని తెలిపారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని చెప్పారు. కార్యక్రమంలో మాజీ స్పీకర్ ఓఎస్డీ గడ్డం భాస్కర్, ఎంపీటీసీ బాసాని చంద్రప్రకాశ్, ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్, ట్రస్ట్ సభ్యులు వేణు, ప్రకాశం, రాజు, వెంకటేశ్వర్లు, వెంకటపతి, సుమన్, సంతోశ్, భద్రయ్య, శంకరాచారి పాల్గొన్నారు.



పరకాలలో..

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండల కేంద్రాల్లోని సాయిబాబా ఆలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయినాథునికి క్షీరాభిషేకం చేశారు. అర్చకులు అర్చన, ఇతర కార్యక్రమాలు చేపట్టారు. అనంతరం సత్యసాయి శివాలయంలో నిర్వాహకులు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ నిర్వాహకులు కొమురవెల్లి శ్రీనివాస్, సుద్దాల జయప్రసాద్, కొమ్మిడి కవిత, గోలి సునీత, పాములపర్తి రత్నకుమారి, నాగెల్లి శాంత, గోలి తార, మోతె రమ, కంబాల పద్మ, కోమల, పోలు స్వప్న, కొమ్మిడి రాధిక, మాచర్ల రమ, నాగలక్ష్మి, జ్యోతిలక్ష్మి, భద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.



ఐనవోలు : వేదపండితుడిని సన్మానిస్తున్న చైర్మన్

వేద పండితుడికి సన్మానం

ఐనవోలు : వ్యాస మహర్షి జయంతిని పురస్కరించుకుని గురుపూర్ణిమ సందర్భంగా ఐనవోలు మల్లికార్జునస్వామి ఆలయ వేదపండితుడు గట్టు పురుషోత్తమశర్మను డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఆలయ కమిటీ చైర్మన్ మజ్జిగ జయపాల్, మాజీ చైర్మన్ మునిగాల సంపత్‌కుమార్, ముఖ్య అర్చకులు ఐనవోలు మధుకర్‌శర్మ, ఉపప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్, ఈఓ అద్దంకి నాగేశ్వర్‌రావు శాలువాతో ఘనంగా సన్మానించారు.

'రెడ్డి' జేఏసీ మండల కమిటీ ఎన్నిక



నియామకపత్రం అందుకుంటున్న జయపాల్‌రెడ్డి

ధర్మసాగర్ : రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు మండల కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా తోకల జయపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఏడెల్లి తిరుపతిరెడ్డి, కోశాధికారిగా పెద్ది శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా బీంరెడ్డి రవీందర్‌రెడ్డి, ఇనుగాల పాపిరెడ్డి, పల్లెర్ల శ్రీనివాస్‌రెడ్డి, ఎస్‌రెడ్డి రేవన్‌రెడ్డి, సహాయ కార్యదర్శులుగా బిల్లా అనిల్‌రెడ్డి, బొమ్మినేని ప్రభాకర్‌రెడ్డి, యూత్ విభాగం అధ్యక్షుడిగా బొల్లెద్ల వికాస్‌రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా కర్ర రాజేశ్వర్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం కమిటీకి నియామక పత్రాన్ని అందజేశారు. ఎన్నికల పరిశీలకులుగా జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందుపట్ల నర్సింహారెడ్డి, జిల్లా అధ్యక్షుడు అర్జుల కిషన్‌రెడ్డి, సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జ్ గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి వ్యవహరించారు.



వేలేరులో..

వేలేరు కమిటీ ఇదే..

రెడ్డి సంఘాల ఐక్య కార్యాచరణ కమిటీ (జేఏసీ) వేలేరు మండల అధ్యక్షుడిగా పిన్నింటి తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శిగా కొండం రంజిత్ రెడ్డి, కోశాధికారిగా పుట్ట రాజిరెడ్డి, ఉపాధ్యక్షులుగా వెన్నం సంపత్‌రెడ్డి, కొప్పుల శ్రీధర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా వెన్నం సంతోశ్‌రెడ్డి, సోషల్ మీడియా ఇన్‌చార్జ్‌గా దండ రాకేశ్‌రెడ్డి, సలహాదార్లుగా కుంద్రు వెంకట్‌రెడ్డి, మల్కిరెడ్డి మల్లారెడ్డి, మెరుగు సంజీవ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అనంతరం నూతన కమిటీకి నియామక పత్రాన్ని అందజేశారు. ఎన్నికల పరిశీలకులుగా రెడ్డి సంఘాల జేఏసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు చందుపట్ల నర్సింహారెడ్డి, హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అర్జుల కిషన్‌రెడ్డి, సోషల్ మీడియా జిల్లా ఇన్‌చార్జ్ గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, ధర్మసాగర్ మండల అధ్యక్షుడు తోకల జయపాల్ రెడ్డి సమక్షంలో కమిటీని ఎన్నుకున్నారు.

బహిరంగ సభను జయప్రదం చేయాలి

● మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి

పరకాల : ఈనెల 8న హనుమకొండలో నిర్వహించనున్న బీజేపీ బహిరంగ సభను విజయవంతం చేయాలని స్థానిక మాజీ ఎమ్మెల్యే మొలుగూరి భిక్షపతి కోరారు. పట్టణంలోని పార్టీ పరకాల నియోజకవర్గ కార్యాలయంలో సోమవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశ ప్రధాని నరేంద్ర మోదీ హనుమకొండకు రావడం గర్వంగా ఉందన్నారు. హనుమకొండలోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ఆవరణలో తలపెట్టిన సభలో ప్రధాని ప్రసంగిస్తారని చెప్పారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అధిక సంఖ్యలో హాజరు కావాలని సూచించారు. సమావేశంలో ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు డాక్టర్ సిరంగి సంతోశ్‌కుమార్, పట్టణ అధ్యక్షుడు మార్త భిక్షపతి, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్పీ.జయంత్‌లాల్, కౌన్సిలర్ కొలనుపాక భద్రయ్య, ప్రధాన కార్యదర్శి కుక్కల విజయ్, ఉపాధ్యక్షులు సంగా పురుషోత్తం, పాలకుర్తి తిరుపతి, మున్సిపల్ మాజీ చైర్మన్ మార్త రాజభద్రయ్య తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే భిక్షపతి

కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయండి

శాయంపేట : మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లు బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 7న తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు ధర్మశాల రామ్మూర్తి కోరారు. మండల కేంద్రంలోని ఎమ్మార్సీ ఎదుట కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమ కరపత్రాలను సోమవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజనం అందిస్తున్న కార్మికుల బిల్లులు పెండింగ్‌లో ఉంచడం సరికాదన్నారు. జీఓ నంబర్ 8 ప్రకారం వంట కార్మికులకు రూ.3 వేలు చొప్పున గౌరవ వేతనం తక్షణమే అమలు చేయాలని, వేతన బకాయిలు, కోడిగుడ్ల బిల్లులు వెంటనే చెల్లించాలని, కార్మికులకు నియమక పత్రాల తోపాటు గుర్తింపు కార్డులు అందించాలని, కూరగాయల ధరలు పెరుగుతున్న తరహాలోనే మధ్యాహ్న భోజన బిల్లు పంచాలని, ప్రమాద బీమా, పీఎఫ్, ఈఎస్ఐ వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మధ్యాహ్న భోజన కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు మామిడి రాధమ్మ, నాయకులు ఐరబోయిన గట్టమ్మ, గుండవేన శారద, ముసిగే సునీత పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న రామ్మూర్తి, కార్మికులు

గుట్టల లీజ్ రద్దు చేయాలని ఆందోళన

ఎల్కతుర్తి : మండలంలోని వల్బాపూర్ శివారులోని చీమలగుట్ట, బోడగుట్టలను ఓ కంపెనీకి ఇచ్చిన లీజ్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వడ్డెర కుటుంబాలు గుట్ట వద్ద సోమవారం ఆందోళన నిర్వహించాయి. ఈ సందర్భంగా వడ్డెర కులస్తులు మీడియాతో మాట్లాడారు. బండరాయిని కొట్టి విక్రయించుకొని జీవనోపాధి పొందుతున్నామని తెలిపారు. చీమలగుట్ట, బోడగుట్టలను ప్రభుత్వం ఓ గ్రానెట్ కంపెనీకి లీజ్‌కు ఇవ్వగా కాంట్రాక్టర్ ఇటీవలే పనులు మొదలు పెట్టగా తాము ఆందోళనకు దిగినట్టు చెప్పారు. గ్రానెట్ క్వారీని లీజ్‌కు ఇవ్వడం ద్వారా ప్రభుత్వం తమ జీవనోపాధిపై దెబ్బ కొడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం, జిల్లా అధికారులు స్పందించి లీజ్‌ను రద్దు చేసి గుట్టలను వడ్డెర కులస్తులకు అప్పగించి ఉపాధి కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ విషయమై జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్, మైనింగ్ అధికారులకు వినతిపత్రాలు అందజేసినట్టు తెలిపారు. కార్యక్రమంలో వల్లెపు యాదగిరి, భిక్షపతి, జంపయ్య, ఉప్పలయ్య, మల్లయ్య, కొమురయ్య, కంది రాజయ్య, వెంకన్న, రమేశ్, వెంకట్, మధు, అయిలయ్య, ఉప్పలయ్య, సరోజ, తిరుపతమ్మ, వెంకటయ్య, సంపత్, మల్లయ్య, గండికోట కుమార్ తదితరుల పాల్గొన్నారు.



క్వారీ వద్ద ఆందోళన చేస్తున్న వడ్డెర కులస్తులు

విద్యుత్ లైన్ల సమస్య పరిష్కారం



పరకాల : మరమ్మతులను పర్యవేక్షిస్తున్న ఏఈ



ఆత్మకూరులో..



ధర్మసాగర్‌లో..

పరకాల : వర్షకాలం నేపథ్యంలో మండలంలోని గ్రామాల్లో నెలకొన్న విద్యుత్ లైన్ల సమస్యల పరిష్కారానికి ఏఈ సత్యనారాయణ పర్యవేక్షణలో సోమవారం పనులు చేపట్టారు. పలు గ్రామాల్లోని లూజ్ వైర్లను, వంగిన విద్యుత్ స్తంభాలను సరిచేశారు. ఈ సందర్భంగా ఏఈ మాట్లాడారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు విద్యుత్ మరమ్మతులు చేపట్టినట్టు తెలిపారు.

ఆత్మకూరు : మండలంలోని వ్యవసాయ క్షేత్రాల వద్ద నెలకొన్న విద్యుత్ లైన్ల సమస్య పరిష్కారమైంది. ఆ శాఖ సిబ్బంది మండలంలోని ఆత్మకూరు, ఇతర గ్రామాల శివార్లలోని వ్యవసాయ క్షేత్రాల్లో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను సోమవారం సరిచేశారు. నాలుగు రోజులుగా విద్యుత్ లైన్లను సరిచేస్తుండగా సోమవారం పనులు ముగిశాయి. ఆ శాఖ ఏఈ రవికుమార్ పనులను పర్యవేక్షించారు. విద్యుత్ లైన్ల సమస్య పరిష్కారం కావడంతో రైతులు విద్యుత్ శాఖ అధికారులను, సిబ్బందిని అభినందించారు.

ధర్మసాగర్ : మండలంలోని నారాయణగిరిలోని సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ లూజ్ లైన్లను ఆ శాఖ అధికారులు, సిబ్బంది సరి చేశారు. ఈ సందర్భంగా ఏఈ బి.కుమారస్వామి మీడియాకు వివరాలు వెల్లడించారు. వర్షాకాలం ప్రారంభం కావడంతో పంట పొలాల్లో నేలవాలిన విద్యుత్ వైర్లు, దూరం ఉన్న విద్యుత్ స్తంభాల వైర్లను లాగి మరమ్మతులు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో వారం రోజుల పాటు మరమ్మతులు ఉంటాయన్నారు. మరమ్మతు పనులకు సహకరించాలని ప్రజలను కోరారు.

సన్న బియ్యం పంపిణీ చేయాలని వినతి



పరకాల : వరంగల్ జిల్లా తరహాలో హనుమకొండ జిల్లాలోని రేషన్ వినియోగదారులకు సన్నబియ్యం పంపిణీ చేయాలని కోరుతూ పరకాల ఎంఎల్ఎస్ డీలర్ల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జిల్లా సివిల్ సప్లయ్ డీఎం మహేందర్‌కి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సంఘం పరకాల మండల అధ్యక్షుడు చందుపట్ల రాజేందర్‌రెడ్డి విలేకరులకు వివరాలు వెల్లడించారు. పరకాల డివిజన్‌లోని 6 మండలాల ఎంఎల్ఎస్ పాయింట్లకు సన్నం బియ్యం పంపిణీ చేయనున్నట్లు డీఎం మహేందర్ స్పష్టం చేసినట్లు తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో శాయంపేట, ఆత్మకూరు, నడికూడ, కమలాపూర్ మండలాల అధ్యక్షులు సామల మల్లయ్య, వంగర వాణి, జి.ప్రేమ్‌రావు, గడ్డం సర్వేశం, శ్రీనివాస్ తదితరులున్నారు.

శాశ్వత కంటి వైద్యశిబిరం

కాజీపేట: కాజీపేట పట్టణంలోని డాక్టర్ విశ్వనాథ రావు ఆస్పత్రిలో శాశ్వత ఉచిత కంటి వైద్య శిబిరాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.సాంబశివరావు సోమవారం ప్రారంభించారు. స్థానిక లయన్స్ క్లబ్ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో డాక్టర్ సుస్మిత ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సాంబశివరావు మాట్లాడుతూ లయన్స్ క్లబ్ సభ్యులు ఉచిత వైద్య శిబిరాలను జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసి పేదలకు అవసరమైన సేవలను అందించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ వెంకటేశ్వర్ రావు, డాక్టర్ ఆర్య, డాక్టర్ పీవీ.మల్లికార్జున్ రావు, క్షీరసాగర నరేష్, వెంకటనారాయణ రెడ్డి, దుబ్బ రాము, కమటం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు బియ్యం అందజేత

శాయంపేట : మండల కేంద్రానికి చెందిన ఆటో డ్రైవర్ అమ్జద్‌పాషా, దేశెట్టి సమ్మయ్య ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబాలకు స్థానిక ఉపసర్పంచ్ దైనంపల్లి సుమన్ క్వింటాల్ చొప్పున బియ్యం అందజేశారు. అనంతరం బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో నాయకులు మారెపల్లి మోహన్, బత్తుల కార్తీక్, దైనంపల్లి పాపయ్య, అంకుషావలీ, సమీర్, హైమత్, గట్టు శ్రీనివాస్, కిరణ్, నరేందర్, రాజేందర్ పాల్గొన్నారు.

ఆటోడ్రైవర్ కుటుంబానికి ఆర్థికసాయం

ఆటోడ్రైవర్ అమ్జద్ పాషా కుటుంబానికి జై తెలంగాణ ఆటోడ్రైవర్ యూనియన్ సభ్యులు రూ.4 వేల సాయం అందజేశారు. కార్యక్రమంలో యూనియన్ అధ్యక్షుడు మారెపల్లి కట్టయ్య, సభ్యులు మారెపల్లి భాస్కర్, మాచర్ల సదానందం, అంకుషావలీ, మైపాషా పాల్గొన్నారు.



అమ్జద్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న సుమన్

నాణ్యమైన పురుగు మందులు విక్రయించాలి

ఆత్మకూరు : రైతులకు నాణ్యమైన పురుగు మందులు, విత్తనాలు మాత్రమే విక్రయించాలని మండల వ్యవసాయ అధికారి (ఏఓ) యాదగిరి వ్యాపారస్తులకు స్పష్టం చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లోని ఎరువుల, పురుగు మందుల దుకాణాల్లో సోమవారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఏఓ మాట్లాడారు. గ్రామాల్లోని ఎరువుల దుకాణాలలో కాలం చెల్లిన పురుగు మందులు, నకిలీ విత్తనాలు, నకిలీ ఎరువులు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అవసరమైతే షాపులను సీజ్ చేస్తామన్నారు. దుకాణాల యజమానులు రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, అధిక ధరలకు విక్రయించొద్దని, ఇతర నిబంధనలు పాటించాలని చెప్పారు.



ఆత్మకూరులో తనిఖీ చేస్తున్న ఏఓ యాదగిరి

'సూపర్' ఆస్పత్రిలో సేవలు మెరుగుపర్చాలి



కేఎంసీ ప్రిన్సిపాల్‌ను సన్మానిస్తున్న ప్రతినిధులు

ఎంజీఎం: కేఎంసీ సూపర్ స్పెషాలిటీ ఆస్పత్రిలోని ఫెర్టిలిటీ, న్యూరో విభాగాల్లో సేవలను మెరుగుపర్చాలని గోపాలపూర్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్, శరీర, నేత్ర, అవయవ దాతల ప్రతినిధులు కోరారు. ఈమేరకు కేఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ మోహన్‌దాస్‌కు సోమవారం వినతిపత్రం అందజేశారు. ఆస్పత్రిలోని పలు విభాగాల్లో సిబ్బంది లేకపోవడంతో గ్రామాల నుంచి వచ్చే రోగులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. పూర్తిస్థాయిలో ఔషధాలు అందించకుండా బయటనే కొనుగోలు చేయాలని సూచిస్తున్నారని తెలిపారు. ఆయా విభాగాల్లో వారంలో రెండు, మూడు రోజుల అనే నిబంధనల వల్ల రోగులు అనేక ఇక్కట్లకు గురవుతున్నారని వివరించారు. కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు నర్సయ్య, ప్రధాన కార్యదర్శి తేరాల యుగేందర్, సీడబ్ల్యూసీ సభ్యులు దామోదర్, రాజేందర్, మల్లారెడ్డి, సభ్యులు పాల్గొన్నారు.

నగరంలో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

హన్మకొండ: వరంగల్‌లోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ వరంగల్ టౌన్ డీఈ శెంకేశి మల్లికార్జున్ తెలిపారు. శాంతినగర్, కరీమాబాద్ రోడ్డు, రామాలయం, లక్ష్మినగర్ ప్రాంతాల్లో ఉదయం 7గంటల నుంచి 11గంటల వరకు, శంభునిపేట, రంగశాయిపేట, తెలంగాణ కాలనీ, సాయి నగర్, నాగమయ్య దేవాలయం, పద్మశాలి వీధి, విశ్వనాథ కాలనీ, మహంకాళి దేవాలయం, హంస బేకరీ, మై మాస్టర్ స్కూల్, గిరిప్రసాద్ కాలనీ, గణేష్‌నగర్, కుమ్మరివాడ, గొల్లవాడ, జక్కలొద్ది ప్రాంతాల్లో ఉదయం 7నుంచి 11గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రామన్నపేట, ఎస్‌వీఎన్, పిన్నావారి వీధి, పాపయ్యపేట చమన్, ఇంతేజార్ గంజ్ పోలీసు స్టేషన్ ప్రాంతాల్లో ఉదయం 8నుంచి 10గంటల వరకు, స్టేషన్ రోడ్డు ప్రాంతంలో ఉదయం 8నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, పుప్పాలగుట్ట, చింతల్, మధ్యకోట, తూర్పు కోట, పశ్చిమ కోట, ఆదర్శనగర్ ప్రాంతాల్లో ఉదయం 8నుంచి మధ్యాహ్నం 1గంట వరకు, కాశిబుగ్గ ప్రాంతంలో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12గంటల వరకు, సీకేఎం కళాశాల, లక్ష్మి టౌన్‌షిప్, వీవర్స్ కాలనీ, దేవాయిపేట ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12గంట వరకు విద్యుత్ కోత విధించనున్నట్లు వివరించారు. అలాగే, హనుమకొండలోని పలు ప్రాంతాల్లో ఈనెల 4వ తేదీన విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగనుందని ఎన్పీడీసీఎల్ హనుమకొండ డీఈఈ జి.సాంబరెడ్డి తెలిపారు. ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల, పోస్టల్ కాలనీ, శాంతినగర్, సుబేదారి మెయిన్ రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 7గంటల నుంచి 10గంటల వరకు, దర్గా ఫీడర్‌లోని దర్గా, ఇంద్రానగర్ ప్రాంతాల్లో ఉదయం 7 నుంచి 11 గంటల వరకు, సాయినగర్ ఫీడర్‌లోని సాయినగర్, కంచరకుంట, ఏషియన్ మాల్ ప్రాంతాల్లో ఉదయం 7నుంచి 9గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ఆయన ఒక ప్రకటనలో వివరించారు.

విద్యతోనే మెరుగైన భవిష్యత్

కాజీపేట అర్బన్: విద్యతోనే మెరుగైన భవిష్యత్ లభిస్తుందని కడియం ఫౌండేషన్ చైర్‌పర్సన్ డాక్టర్ కడియం కావ్య తెలిపారు. హనుమకొండ దీన్‌దయాళ్ నగర్ స్లమ్ ఏరియాలోని బడీడు పిల్లలకు నోట్ పుస్తకాలను ఆమె అందజేసి మాట్లాడారు. బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కేశిరెడ్డి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ పాఠశాలల్లో దోపిడీని అరికట్టాలి



మాట్లాడుతున్న శరత్

ఖిలా వరంగల్: ప్రైవేట్, కార్పొరేటర్ పాఠశాలల్లో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు ల్యాదల్ల శరత్ డిమాండ్ చేశారు. ఈమేరకు వరంగల్ శివనగర్‌లోని సీపీఐ తమ్మెర భవనంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో సంపెల్లి సాగర్ అధ్యక్షతన సోమవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేటర్ పాఠశాలల్లో టై, బెల్టు, షూ, యూనిఫాం, పుస్తకాల పేరుతో యాజమాన్యాలు సొంత రేట్లు నిర్ణయించుకుని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి అధిక ఫీజులు వసూలు చేస్తున్నాయని విమర్శించారు. సమావేశంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సాగర్, శివ, సంతోష్, మధుకర్, ప్రవీణ్, పరమేష్, రాకేష్ పాల్గొన్నారు.